


# ఫలించని కలలు

మూలం: ఎల్. ఎస్. గుప్తా
అనువాదం: కొల్లి సత్యనారాయణ

రమేష్ నిద్రామందంమీద నుంచి లేచేటప్పటికి రెండు బారల పొద్దు ఎక్కింది. చలికాలం కావడంవల్ల వాతావరణం ఆ ప్రొద్దుటి ఎండలో ఆహ్లాదకరంగా ఉంది. ఆ రాత్రంతా రమేష్కు మామూలుగానే సరిగా నిద్రపట్టలేదు. మంటలు పుడుతున్నకళ్ళు నులుముకొని, వన్నువిరేతులు బారగాసాచి ఆవలించి, లేచి మంచంపక్కమీద కూర్చున్నాడు. ఎదురుగావున్న సన్నని కంకరరోడ్డుపైన చూపుసారించేసరికి ఆ సందులోనే వున్న టీకొట్టుదగ్గర పలుగురు నిలబడి టీ 'సిప్' చేస్తుండటం కనిపించింది. ఆ లేతఎండలో వారిముఖాలు కళకళలాడుతున్నాయి. తీరుబడిగా, కబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ త్రేలుతూ టీ తాగుతూన్న వారిని చూసేసరికి రమేష్కు అసూయ కలిగించింది. ఆవేదన కలిగించింది.

ఎంతస్వేచ్ఛగా ఆందోళన లేకుండా వాళ్ళున్నారు! వాళ్ళంతా ఏదో ఒక ఆఫీసులో పనిచేస్తూ, రెగ్యులర్గా జీతాలు తెచ్చుకుంటూ ఉంటారు. ఎలాంటి చీకూ, చింతాలేనట్టు కనిపిస్తున్నారు. కాని, తను ఎంతోబరువు నెత్తిమీద ఎత్తుకున్నట్టు బాధపడుతున్నాడు. ఆదివారం కావడంవల్ల ఆ రోజువాళ్ళు ఆఫీసులకు వెళ్ళవలసిన అవసరంలేదు. అందుకేవాళ్ళు తీరికగా ఉదయకాలపు ఎండలో ఒళ్ళుకాచుకుంటూ ఖులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు. ఎంతమంచి సెలవు [illegible]. చలికాలం. ఉదయం. నులివెచ్చని సూర్యరశ్మి. వేడి వేడిటీ. అటువంటి సెలవు దినంకోసం రమేష్ ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నాడు.

కాని తనస్థితి అందుకు పూర్తిగాభిన్నమైనది. చలికాలపు రాత్రిళ్ళలో కొంచా

గోడూ లేని పేదవాని బ్రతుకువలె, తన జీవితంకూడా వుంది: అనేకమందిరగులు లేక దుప్పట్ల ముసుగుక్రింద వెచ్చగా పండుకుంటే, ఎముకలుకొరికే చలిలో ఒణుకుతూ కాళరాత్రిళ్ళు గడపవలసి వస్తున్నది.

తను కాలేజిలో చదువుకుంటున్న రోజులలో కన్న కలలు గత మూడు సంవత్సరాల తన నిరుద్యోగ జీవితంలో ఎండమావులయ్యాయి. తన తెలివితేటల మీద వున్న విశ్వాసం సడలిపోవడంతో మార్కెట్లలో కూరగాయల దుకాణం ఏర్పాటు చేసుకుంటూ బాగుంటుందని అనేకసార్లు అతను ఆలోచించాడు.

మొదటి శ్రేణిలో గ్రాడ్యుయేట్ పట్టా పుచ్చుకున్నాడు. ఆటలలోను, ఎన్.సి.సి. లోనూ, మంచి సర్టిఫికెట్లు సంపాదించాడు. ఈ అర్హతలను ఆధారం చేసుకొని ప్రభుత్వ ప్రయివేటు ఆఫీసుల చుట్టూ ఉద్యోగం కోసం చాంద్రాయణం చేస్తున్నాడు. కాని, తన అర్హతలు గాని తన పెట్టిన నమస్కారాలుగాని ఎందుకూ పనికి రాలేదు.

ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే ముక్కోపం గల అధికారులు కొందరు తను ఇంటి నౌకరును అనుకొని కసిరి కొట్టారు. తరచ తరచుగా వెళ్ళి అడిగి బాధించినందుకు చివాట్లు కూడా పెట్టారు. ఒకాయన ప్రభుత్వం తరఫున మాట్లాడుతూ, "ఎందుకూ పనికిరాని గ్రాడ్యుయేట్లందరికీ ప్రభుత్వం ఉద్యోగాలు ఎక్కడ చూపించగలుగుతుంది? గ్రామాలకు వెళ్ళి, అక్కడ ఏదోవకటి ఎందుకు చేసుకోరు? భారతీయ ఆత్మ గ్రామాలలో వుందని గాంధీజీ చెప్పలేదా?" అంటూ కొట్టిరించాడు.

ఆయన చెప్పిన మాటలకు రమేష్‌కు ఆశ్చర్యం వేసింది. ఆ అధికారి తాను చదువుకున్న కాలేజీ విద్యార్థియని అతనికి తెలుసు. తనకంటే కొద్ది సంవత్సరాలు సీనియర్. కాలేజీ అధికారులకు వ్యతిరేకంగా యువకులను రెచ్చగొట్టి

తంలో ముందుంటేవాడు. ఆ విషయం గుర్తుకొచ్చి రమేష్ నవ్వాడు.

అతను నవ్వడంతో ఆ అధికారికి ఎక్కడలేని కోపం వచ్చింది. ఏ ఆఫీసులోనైనా లోయర్ గ్రేడ్ గుమస్తాగా పని చేయాలనుకుంటే కొన్ని పద్ధతులు నేర్చుకోవాలంటూ కోపంతో 'సలహా' యిచ్చాడు. హఠాత్తుగా కోపంతో అతని ముఖం కందగడ్డ అయ్యేసరికి, మరింత అవమానం పట్టి పెద్దగానవ్వుకుంటూ రమేష్ ఆఫీసు నుంచి బయటకు వెళ్ళిపోయాడు.

కాని: అన్నిటికంటె అతనికిఎక్కువ దిగ్భ్రాంతి కలిగించింది. అతను అమితంగా ప్రేమించిన 'నీలా' చేసిన ద్రోహం. కాలేజీలో చదువుకునేటప్పుడు థియేటర్లోగాని, టెన్నిస్ ఆటలోగాని, రమేష్‌ను ఆమె పార్టనర్‌గా వేసుకునేది. అతనిని పెళ్ళి చేసుకుంటానని. ఎంతకాలమైనా వేచి వుంటానని ఆమె వాగ్దానం కూడా చేసింది. త్వరలో తనకు ఉద్యోగం దొరకకపోవచ్చునని రమేష్ ఆమెకు చెప్పినప్పుడు, ఆ సూచనను నవ్వులాటకింద త్రోసి పారేసింది. తను ప్రేమ రెక్కలను ఉద్యోగం సమస్య ఎన్నడూ కత్తిరించలేదని 'నీలా' అతనికి హామి ఇచ్చింది. ఆమె ఆ ప్రతిజ్ఞ, ఒక చెరువు ఒడ్డున వెండి వెన్నెలలో ప్రశాంతమైన ఆ చెరువు నీరు పెంచి పళ్ళించవలె మెరుస్తున్నప్పుడు చేసింది. వా_ద్వవంగా ప్రోత్సాహానికి ఆమె స్వాదివంటిదే. ఆమెతో జీవితం గడపడం దీర్ఘకాలం కలలవంటే, కాని, ప్రతిజ్ఞ చేసిన మూడు వారాల తరువాత, తన కాగితంపూల ప్రదర్శనకు వచ్చిన పెద్ద వ్యాపారస్తుణ్ణి వివాహం చేసుకుంది. బహుశా తనశాశ్వత ప్రేమను గురించి రమేష్‌కు హామి ఇచ్చేటప్పటికే అతనిని ప్రేమిస్తూ ఉండిఉండవచ్చు. అంటే, అప్పటికే ఆమెహృదయంలో మరొకనికి


శుభాకాంక్షలతో

రవి కళాశాల

బ్రాడీపేట - గుంటూరు - 2

దాచుకోని ఉంటుంది. క్రితంలోలాగ సరోవరవనంలో బెంచిమీద ఆమెత ప్రక్కన కూర్చుని ఉండడం రమేష్ చూచాడు. (ఆ బెంచిమీదనే మామూలుగా వాళ్ళిద్దరూ కూర్చుంటూ ఉండేవారు.) అతను అందగాడు. పైగా చక్కని దుస్తులు వేసుకున్నాడు. ఆమె మెడపైగా చేయి వేసి కూర్చున్నాడు. అతను ముద్దు పెట్టుకున్నప్పుడు లోగడ అటువంటి సన్నివేశంలో తాను భాగస్వామికానట్టు అప్పుడప్పుడు ముసిముసినవ్వు నవ్వుతోంది.

ఆ విధంగా పాతసంఘటనలు నెమరు వేసుకుంటూ కూర్చున్న రమేష్ ఎదురుగా సందులో వున్న టీ స్టాల్ దగ్గరకు మరి కొంతమంది చేరడం గమనించాడు. ఆ బృందంలో యువకులు చేరడంతో మరింత శోభవచ్చింది. అప్పుడప్పుడు పెద్దపెట్టున నవ్వడం వినిపించింది. ఉద్యోగం కోసం కాళ్ళు అరిగేటట్టు తిరగడం ఎప్పుడు పూర్తి అవుతుందో తన జీవితంలో తిరిగి ఎప్పుడు సంతోషం వెల్లివిరుస్తుందో? అని రమేష్ మథనపడ్డాడు. తనజీవితంలో రోజూ ప్రొద్దుపోతున్నది గతంలో మాదిరిగా చీకటి అలుముకుంటున్నది. వాస్తవానికి తన జీవితంలో వెలుగు శాశ్వతంగా ఉండదేమోనని అనేకసార్లు అనుకున్నాడు. తనకు 'విజయపథం' ఎవరు చూపిస్తారు? పెద్దఅధికారికి తనను గురించి ఎవరు సిఫారసు చేస్తారు?

మంచం మీదనుంచిలేచి గోడకు వ్రేలాడుతున్న చొక్కా జేబులు తడుముకున్నాడు. కొద్దిగా చిల్లరడబ్బులు కనిపించేసరికి ఈ రోజుకు ఒకసారి టీ త్రాగడానికి ఉన్నాయిగదా అని సంతృప్తిపడ్డాడు. స్వగ్రామంనుంచి తల్లి పంపించిన ధనంలో ఈ చిల్లర డబ్బులే మిగిలాయి. మొహం కడుక్కొని, కాళ్ళీడ్చుకుంటూ 'టీ స్టాల్' దగ్గరకు వెళ్ళాడు. 'టీ' చప్పరిస్తూ ఆనందంగా కాలంగడుపుతున్న ఆ బృందంలో చేరితే, తనగుండెబరువు కొంత తగ్గుతుందేమోనన్న ఆశపడ్డాడు. ఆ బృందంలో చేరాలని ఉబలాటపడ్డాడు.

వారిలో కొద్దిమందే అతనికి తెలుసు. ఒకప్పుడు తనతో చదువుకున్న ఒకని "హలో" అని పలకరించడానికి ధైర్యం చేయగానే అందరూ ఒక్కసారి అతని వంక వింతగా చూడసాగారు. మనోలోకం నుంచి హఠాత్తుగా తమ సంతోషాన్ని పాడుచేయడానికి వచ్చిన వింతజంతువా అన్నట్లున్నాయి ఆ చూపులు. దానితో ముడుచుకుపోయి 'స్టాల్'లో ఒక ఇనప కుర్చీమీద కూర్చుని 'టీ' ఆర్డరిచ్చాడు.

నిరాశాపూరితమైన తనజీవితంలో ఆశ కల్పించే వార్తఏమన్నా కనిపిస్తుందేమోనని భాషాపత్రిక తీసుకుని చదవడం ప్రారంభించాడు. హఠాత్తుగా సంతోషం కలిగించే వార్త కనిపించింది "నిరుద్యోగ యువకుల కోసం సేన. పార్లమెంటు సభ్యులు పి. పరోప్కారిజీ ప్రారంభిస్తారు" అన్న హెడ్డింగుతో వున్న వార్త అతనిని ఆకర్షించింది. ఆ వార్తను బట్టి నిరుద్యోగులైన యువకులు ఉద్యోగాలకోసం ఆందోళన చేయడానికి నిరాయుధ సైన్యంగా ఏర్పడినట్టు అతనికి అర్థమైంది. 17-57 సంవత్సరాల మధ్యవయస్సు గల ఎవరైనా ఆ సైన్యంలో చేరవచ్చు. కులం, మతం, లింగభేదం లేదు.

తిరిగి వుద్యోగంలో చేరాలనుకునే రిటైరు అయినవారు కూడా ఈ సైన్యంలో చేరవచ్చు మానవతా దృష్టితో, వృద్ధులను వైద్యపరీక్షనుంచి మినహాయించాలని ఆ సైన్యం కోరింది. వారి విషయంలో ఎక్కువ శ్రమ తీసుకోవలసి వున్నందున సభ్యత్వరుసుం రెట్టింపు చెల్లించవలసి వుంటుంది. మరునాడు సాయంత్రం 5 గంటలకు ఈ సంఘానికి శ్రీ పరోపకారిజీ ప్రారంభోత్సవం చేస్తారు. ఆ ఉత్సవం తరువాత ఆ సేన క్రమశిక్షణతో సెక్రటేరియట్ వరకు ఊరేగింపుగా వెళ్తుంది. ఇది ఆ వార్త సారాంశం.

శ్రీ పరోపకార్‌జీ వంటి ప్రముఖులు దానిని బలపరుస్తున్నందు వల్ల, తన తన కృషిలో ఆ సేన తప్పక విజయం

---

**గ్లాసు ఉచితం:**

ఏమిటండీ మీ షాపులో ఏదో క్రొత్త ఆకర్షణ పెట్టారట!

అవునండి మా షాపులో సరుకుకొన్న ప్రతి వారికి నలభై ఐదు పైసలు విలువ చేసే ప్లాస్టిక్ గ్లాసు ఉచితంగా యిస్తున్నాము చెప్పాడా కొట్టుగల ఆసామి. ఓ రెండు పిన్నీసులు గ్లాసులో వేసియివ్వండి. ఓ ఐదు పైసలుబిళ్ళ చేతిలో పెడుతూ అన్నాడా లుబ్ధావధాని

—వెలిచేటి శ్రీనివాసరావు కాకినాడ.

---

సాధించగలదని రమేష్ భావించాడు. ప్రజాసేవలో పరోపకార్‌జీకి గొప్ప రికార్డు వుందని బ్రిటిష్‌పాలన కాలంలో ఎంతో త్యాగం చేసిన కీర్తి వుందని తనతో తన తల్లి చెప్పింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, వెనుకబడిన మండలమైన తన ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి పరోపకార్‌జీ తన జీవితాన్ని అంకితం చేశారు. 1942 సంవత్సరంలో బ్రిటిష్ సైనికులకు స్వాతంత్ర్యయోధులకు మధ్య పోరాటం జరుగుతున్నప్పుడు, పరోపకార్‌జీ ప్రోత్సాహంతో ఆ రణరంగంలో తన తండ్రి ఎలా వెళ్ళిందీ తెల్లసైనికులు ఆయనను ఎలా కాల్చివేసిందీ రమేష్ తల్లి సజల నేత్రాలతో సగర్వంగా చెప్పింది. ఆ సమయంలో పరోపకార్‌జీకి ఇంటినుంచి బయటకు రావడానికి తీరికలేకపోయింది. జాతీయ నాయకులను మూకుమ్మడిగా అరెస్టులు చేస్తున్న దృష్ట్యా విదేశీ ప్రభుత్వాన్ని కూల

ప్రోత్సాహానికి కొత్త వ్యూహం రూపొందించడానికి కొంతమంది రహస్య విప్లవకారులతో సంబంధాలు ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వుందని ఆయన భావించినప్పటికి, అంతమంచి పరోపకార్ జీ ఆయనకు రాలేదు. అందువల్లనే, యుద్ధరంగంలోకి రమేష్ తండ్రిని వెళ్ళవలసిందని కోరారు. అలాగా తాము రహస్య లేఖలు వ్రాసుకోవచ్చు అనుకున్నారు. ఎప్పుడు మానసిక శ్రమ చేయవలసి వచ్చినా పరోపకార్ జీ ముందుగా స్పెషల్ 'టీ' త్రాగుతారు. రమేష్ తండ్రి చనిపోయాడన్న వార్త తెలిసినప్పుడు ప్రత్యేకంగా తయారుచేసిన 'టీ' త్రాగుతూనే ఉన్నారు. నగరంలో వారం రోజులపాటు సాగిన పోరాటం ముగిసిన తరువాత, రమేష్ తల్లిని ఓదార్చడానికి ఒకటి రెండుసార్లు ఇంటికి వచ్చివెళ్ళారు. తన భర్త మృతివల్ల ఆమెకు ఎంత కీర్తి ప్రతిష్ఠలు లభించాయో గురుచేసి ఆ విషయంలో తన భార్య 'ఎంతో' అదృష్టవంతురాలని చెప్పారు.

కాని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, పరిస్థితులు అసాధారణంగా మారిపోయాయి. తన పనితో ప్రత్యక్ష సంబంధం వున్నవారిని మినహా మిగిలిన వారిని కలుసుకోడానికి పరోపకార్ జీకి వ్యవధిలేక తంటాలు పడుతున్నాడు. చేసిన సేవలకు కృతజ్ఞతగా ఓట్లు ఆయనను పార్లమెంటుకు ఎన్నుకున్నారు. ఆ సమయానికి. చదువులో అనేకసార్లు డింకీలు కొట్టిన ఆయన కుమారుడు, వ్యాపార నిర్వాహకుడుగా అమెరికానుంచి భారత దేశానికి తిరిగివచ్చారు. పశ్చిమ దేశాల వాతావరణం మంద బుద్ధులను మేధావులుగా మారుస్తుందన్న సామెత అతని పట్ల వాస్తవమని తెలిసింది. ప్రయివేటు సంస్థలో నైనా అతనిని చేర్చడం పరోపకార్ జీకి ఇష్టంలేదు. కుమారుని తెలివితేటల్ని, నిపుణత్వాన్ని తన స్వంత పరిశ్రమను నడపటంలో ఉపయోగించాలని ఆయన కోరిక. అందుకోసం ఒక పరిశ్రమ ఏర్పాటు చేయడానికి పరోపకార్ జీ తన శక్తికొలది కృషి చేయగలరు. పారిశ్రామికంగా వెనుకబడిన తన ప్రాంతం అభివృద్ధి! అది ఆదర్శకృషి అవుతుంది.

కొంతమంది ఉన్నతాధికారులు, దురదృష్టవశాత్తు లైసెన్సుకోసం కుమారుడు పెట్టిన దరఖాస్తులో లోపం ఉన్నదని చెప్పి, దానిని త్రోసిపుచ్చారు. అధికారుల ఈ పనివల్ల పరోపకార్ జీకి ఆగ్రహంవచ్చింది. వెంటనే మంత్రిదగ్గరకు సరాసరివెళ్ళారు. పునాది

Phone No : 5250

*With the best compliments from*

# PRASAD & Co.,

( PHARMACEUTICAL DISTRIBUTOR )

PARKROAD :: VIJAYAWADA-1

**Distributors & Stockists:**

Lepti
May & Baker (I) Private Ltd.,
Dey's Medical Stores Private Ltd.,
Themis Distributors Private Ltd.,
Cipla Limited, Boehringer-Knoll.
Mount Mettur Pharmaceuticals.
Juggat Singh's Son & Brothers Pan - Pharma

***And Also***

DRUGS CHEMICALS, TINCHERS AND COMMON TABLETS

*" Sincere Service is our Motto "*

రాష్ట్ర వేదికలవంటి ప్రజాసేవ కార్యక్రమాలు లేనప్పుడు మంత్రివర్యులు ఆ ఇంద్రభవనంలో ఫైళ్ళు తిరగేస్తూ దేశ సేవ చేస్తూంటారు.

స్వాతంత్ర్యపోరాట కాలం నుంచీ కూడా ఆ మంత్రికి పరోపకార్ జీతో పరిచయం ఉంది. పాతస్నేహాన్ని పురస్కరించుకొని పరోపకార్ జీ విజ్ఞప్తి మన్నించి ఆ అధికారిని మంత్రి మరి ఒక శాఖకు బదలీ చేశారు. పరోపకార్ జీ సంపద గురించి సూక్ష్మబుద్ధి గురించి రమేష్ తల్లి పొగడటంలో ఎప్పుడూ అంతు పోయేదికాదు. పార్లమెంటరీ కార్యక్రమాలలో ఆయన మునిగిపోకుండా ఉన్నట్టయితే జాతీయ పునర్నిర్మాణకళలో తన కుమారునికి పాఠాలు నేర్పుతూ ఉండక పోయినట్టయితే పరోపకార్ జీ తప్పకుండా తమ ఇంటికి వచ్చేవారని తమకు ఏదో ఒక సహాయం చేసేవారని రమేష్ తల్లి చెబుతూ వుండేది-

మరునాడు రమేష్ సాయంత్రం ఆరుగంటలకు సిటీస్క్వేర్ కు చేరుకున్నాడు. అప్పటికే వేలాదిమంది అక్కడికి చేరారు. సాయంకాలం ఎండలో బ్యానర్లు, స్లోగన్ కార్డులు తళతళలాడుతున్నాయి. నాలుగు గంటలకు పరోపకార్ జీ అక్కడకు వచ్చారు. ఎలాగో సందుచేసుకొని రమేష్ ఆ గుంపులోగుండా ఆయన దగ్గరకు చేరాడు. అతనిని గుర్తుపట్టడానికి పరోపకార్ జీకి ఎక్కువకాలం పట్టలేదు. అతనిని గురించి తల్లిని గురించి ప్రేమపూర్వకంగా కుశలప్రశ్నలు వేశారు. కొద్ది రోజులక్రితం తనను కలుసుకున్నట్టయితే తన కుమారుని కంపెనీలో తప్పకుండా ఉద్యోగం యిప్పించేవాడినని చెప్పారు. దేశంకోసం ప్రాణాలర్పించిన తన సన్నిహితుని కుమారుడు గదా- ఆ సంస్థ విస్తరణ పథకాన్ని ప్రభుత్వం ఆమోదించినందున వచ్చేనెలలో ఎక్కువ ఖాళీలు ఏర్పడే అవకాశం ఉంది. ఆ విషయం తెలుసుకోగానే, మొదటిసారిగా రమేష్ కళ్ళల్లో ఆశాభావం తళుక్కుమంది- పరోపకార్ జీ కంపెనీలో తాను ఉద్యోగి అని కలలుగన్నాడు బహుశా తనను ఛీఫ్ పర్సనల్ ఆఫీసరుగా నియమించవచ్చు ననుకున్నాడు.

తరువాత పరోపకార్ జీ లేచినిలబడి ఇలా గంభీరోపన్యాసం చేశారు.

"స్నేహితులారా! కామ్రేడ్స్ కోటి బాధితులారా, స్నేహితులైన మంత్రులతో చెప్పి, మీకు ఉద్యోగాలు సంపాదించి పెట్టటంలో నేనుఏమీచేయలేను. నా సహానికి స్వాతంత్ర్య పోరాటం సమయం నాటి మనుష్యులు కారు ఈ మంత్రులు. ఇప్పుడు వారు విరంతుకారి కారుల బృందం. మీ బాధలు, మీ రోదన వారికి వినిపించదు. తీవ్రమైన ఎడతెగని పోరాటం మీరు కొనసాగించవలసి వుంటుందని చెప్పదలచుకొన్నాను. అంతకు మించి ప్రత్యామ్నాయమార్గం లేదు. ధైర్యంగా దృఢ దీక్షతో ముందుకు సాగండి"

ఒక గంట తరువాత పెక్కు వేలమంది ఊరేగింపుగా సెక్రటేరియట్ ద్వారం వద్దకు చేరారు. అప్పటికే అక్కడ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసివుంది. లాఠీలతోను సిద్ధంగా ఉన్నారు. ఉత్తరువు లివ్వటం తరువాయిగా ప్రదర్శకులపై పడటానికి సిద్ధంగా వున్నారు.

"ఉద్యోగాలు చూపించండి లేదా రాజీనామా చేయండి" అని ప్రదర్శకులు నినాదాలు ఇచ్చారు. ఇదిలా వుండగా విదేశ అతిథితో ముఖ్యమైన ఎంగేజిమెంటు ఉన్నందున ఆయనను కలుసుకోడానికి మంత్రి బయటకు వెళ్లారని, అందువల్ల సేవ ప్రతినిధి వర్గాన్ని మంత్రి కలుసుకోరని ఎవరో వార్త తెచ్చారు. ఆ వార్త ప్రదర్శకులలో ఆగ్రహావేశాలను రెచ్చగొట్టింది. "ఇది మమ్మల్ని అవమానపరచటం. ఇంతకు పూర్వమే ఈ ఎంగేజిమెంటు నిర్ణయించినప్పుడు మంత్రి బయటకు ఎలా వెళ్ళారు?" అని ప్రదర్శకులు ఆగ్రహంతో అరిచారు!

"ప్రత్యామ్నాయ మార్గం లేదు. దీక్షతో ధైర్యంగా ముందుకు సాగండి" అన్న పరోపకార్ జీ ఇచ్చిన ఉద్రేకపూరిత సందేశం రమేష్ ఇంకా మరచిపోలేదు. "పోలీసు వలయాన్ని ఛేదించండి పురోగమించండి పరోపకార్ జీ పిలుపును గుర్తుంచుకోండి" అంటూ ఆగ్రహావేశంతో రమేష్ పోలీసు వలయాన్ని దాటి ముందుకుసాగాడు వెంటనే కలవరం బయలుదేరింది. అనేకమంది యువకులు రమేష్ ను అనుసరించారు. పోలీసులు వారినందరిని దుడ్డుముట్టి వ్యాన్ లో ఎక్కించుకుని వెంటనే అక్కడ నుంచి తీసుకుపోయారు.

ఆ సాయంత్రం చీకటి పడిన తరువాత ఇతరులతో బాటు రమేష్ ను కూడా ఊరికి దూరంగా నిర్మానుష్య ప్రదేశంలో పోలీసులు విడిచిపెట్టారు. చివరికి ఎంతో గర్వపడ్డాడు. తన తండ్రి మాదిరి రమేష్ ఎంతగా వేళాకూడా పరోపకార్ జీని అనుసరించాడు. మంత్రి భవనానికి సమీపంలో సివిల్ లైన్స్ లోని బంగళాలో పరోపకార్ జీ నివసిస్తున్నారు. ఎంతో ఉత్సాహంతో రమేష్ పరోపకార్ జీ గదిలోకి హుటాహుటిని వెళ్ళాడు. ఆ సమయంలో నాయకుడు పెద్ద గ్రంధం ఒకటి చదువుతున్నాడు. ట్యూబ్ లైట్ వెలుతురులో అతని బట్టతల తళతళా మెరుస్తోంది.

"పారిశ్రామిక విస్తరణ కళ" అని ఆ గ్రంధంమీద స్వర్ణాక్షరాలతో వున్న పేరును రమేష్ చదివాడు. పరోపకార్ జీ పుస్తకాన్ని మూసి ప్రక్కనున్న పెద్ద టేబుల్ మీద ఉంచి,

"ఓ! నీవా" అంటూ గొణిగాడు.

"అవును సార్" అన్నాడు రమేష్ గౌరవ పురస్కారంగా.

"పోలీసువలయాన్ని ఛేదించినందుకు

"అరెస్టు చేసిన వారిలో నీవు కూడా ఒకడి వని కలెక్టరు వద్దనుంచి ఇప్పుడే ఫోను వచ్చింది" అన్నాడు నాయకుడు.

"అవును సార్" అన్నాడు రమేష్ గర్వంగా. నగరంలో జరిగే ప్రతివిషయాన్ని జిల్లాలో కెల్ల పెద్ద అధికారి పరోపకార్ జీకి తెలియ జేయడమంటే, ఆయనకున్న పలుకుబడిని తలుచుకొని రమేష్ ఆశ్చర్య పోయాడు దీనికంతటికీ జానకి పరోప కారబుద్ధి, ప్రవర్తనా బలం కారణమని రమేష్ భావించాడు.

"రమేష్, నీ తండ్రిమాదిరిగా నే నీవు కూడా పద్దమొదువి. తెలిసిందా? అంటూ పెద్దగా నవ్వి "పోలీసువలయాన్ని ఎందుకు ఛేదించావు?" అని ప్రశ్నించాడు.

"కాని సార్ ధైర్యంగా. దీక్షతో ముందుకు సాగండి" అని మీరు చెప్పారు. నా స్నేహానికి నే కేవలం మీ పిలుపును అనుసరించాను"

"చెప్పినవన్నీ అసలు జరపటానికి ఉద్దేశించినవి కావు"

ఆ మాటలు వినేసరికి రమేష్ దిగ్భ్రాంతి చెందాడు. నోటివెంట మాట పెగలలేదు.

"మంచిది. నా కుమారుని కంపెనీలో టైపిస్టు- గుమాస్తాగా నియమించదలచుకున్నాను" అన్నాడు పరోపకార్ జీ కేవలం ఎనిమిది గంటల పనికి 150 రూపాయల జీతంకూడా ఇద్దామనుకున్నాను. కాని. ఇప్పుడు నేను క్షమాదానికి సిద్ధంగాలేను. నీవల్ల మా భద్రతకు ప్రమాదం వచ్చే అవకాశం ఉంది మా ప్రత్యర్థులైన ఇతరరాజకీయ నాయకులు చేసే ప్రసంగాలకు ఉద్రేకపడి మా కంపెనీలో గందరగోళం లేవగొట్టవని ఎవరికి తెలుసు" అన్నాడు పరోపకార్ జీ

రమేష్ విగ్రహంలాగా అలాగే నిలబడి పోయాడు ప్రపంచమంతా ముక్కలైపోయి తన చుట్టూ తిరుగుతున్నట్టు అనిపించింది

"ఇంక వెళ్ళొచ్చు" అని పరోప కార్ జీ నిర్మొగమాటంగా అన్నాడు. రమేష్ తల వ్రేలాడవేసుకొని పరోప కార్ జీ బంగ్లానుంచి బయటకు వచ్చాడు. అతని తల ఇంకా తిరుగుతూనే ఉంది.


సంక్రాంతి శుభాకాంక్షలతో

అన్ని రకముల నాణ్యమైన కళ్ళజోళ్ళకు సంప్రదించండి!

ఫోన్: 7197

M/s R. R. రావు ఆప్టికల్స్

గోపాలరెడ్డి రోడ్డు
విజయవాడ-2



డాక్టర్ల సలహాపై సరియైన కళ్ళద్దాలు సకాలమునకు అందజేయబడును.